



నేటి దినపత్రిక

# సూర్య

అన్నమయ్య

www.suryaa.com

ఆదివారం | 14 సెప్టెంబర్ 2025

పేజీలు 8




# ప్రభుత్వ ఎజెండా నా...
# సొంత ఎజెండా నా?

- నిర్లక్ష్యం ఎందుకు ప్రిన్సిపల్ గారు ● ఫిజికల్ డైరెక్టర్ లేకపోయినా పట్టించుకోరా
- అన్ని చోట్ల భర్తీ అయ్యాయి రాజంపేటలో సమస్య ఏమిటో
- డిగ్రీ కాలేజీలో పిడి ఉండడం ప్రిన్సిపల్‌కి ఇష్టం లేదా?
- నాలుగు నెలలు అవుతున్న పట్టించుకోకపోవడం వెనుక మతలబు ఏంటి?
- క్రీడలు అంటే చిన్న చూపా ● లేక డిగ్రీ విద్యార్థులకు క్రీడలు అవసరం లేదనుకున్నారా?
- రాజంపేట డిగ్రీ కాలేజీ కి ఫిజికల్ డైరెక్టర్ అవసరం లేదా?

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించ లేదన్నట్లు ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు ఫిజికల్ డైరెక్టర్లు ను నియమించుకునే వెసులుబాటు ఇచ్చినా ఉమ్మడి జిల్లాలో అన్నిచోట్ల ఆ అవకాశాన్ని వినియోగించుకున్న మరి రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నాలుగు నెలల నుంచి ఫిజికల్ డైరెక్టర్ లేకపోయినా మరి సదరు ప్రిన్సిపల్‌కు చీమకుట్టినట్లు కూడా లేదని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పిడి రిటైర్డ్ అయి నాలుగు నెలలు అవుతున్నా ఇప్పటివరకు అక్కడ పిడిని రిక్రూట్ చేసుకునే విషయంలో ఇక్కడి ప్రిన్సిపల్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికే యోగి వేమన యూని వర్సిటీ లో స్పోర్ట్స్ బోర్డు మీటింగ్ కూడా పూర్తి అయిపోయింది. 3 దశలవారీగా 2025-26 సంవత్సరానికి గాను క్రీడలను నిర్వహిస్తున్నట్టు డాక్టర్ కే రామసుబ్బారెడ్డి అధ్యక్షతన మీటింగ్ నిర్వహించారు. ఈ నెలలో

మిగతా 2లో

## రాజంపేట వ్యవసాయ మార్కెట్‌ను
# అభివృద్ధి దిశగా నడిపిస్తాం

-మార్కెట్ యార్డ్‌ని పరిశీలించిన రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు

-మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహిస్తాం

-ప్రతి రైతు కు మేలు జరిగేలా కృషి చేస్తాం -మార్కెట్ కమిటీ సమర్థవంతంగా పని చేస్తుంది,,

-సమస్యలు పరిష్కరించి ,సదుపాయాలు కల్పిస్తాం,,,

-రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు

2లో





# ఆపదలో ఉన్న మహిళలకు అస్త్రం 'శక్తి' యాప్

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలో మహిళలు, బాలికల భద్రత కోసం 'శక్తి యాప్' పై అవగాహన కార్యక్రమాలు శక్తి టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ, భద్రత కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ప్రాధాన్యతపై శనివారం జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళ, బాలిక, విద్యార్థిని తప్పనిసరిగా ప్లే స్టోర్ ద్వారా శక్తి యాప్ డౌన్లోడ్ చేసి, వ్యక్తిగత

మిగతా 2లో





# రాజంపేట వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి దిశగా నడిపిస్తాం

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నీ అభివృద్ధి దిశగా నడిపిస్తామని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం బోయినపల్లిలోని రాజంపేట వ్యవసాయ మార్కెట్ ను ఆయన నూతన చైర్మెన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, సదుపాయాలు కల్పిస్తామని,ఇక్కడికి వచ్చే ప్రతి రైతుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని,కూటమి ప్రభుత్వంలో మంచి అవగాహన ఉన్న వ్యక్తులను మార్కెట్ కమిటీ సభ్యులుగా నియమించారని,వారి ఆధ్వర్యంలో అందరి సహకారం తో అభివృద్ధి దిశగా నడిపిస్తామని ఆయన తెలియజేశారు.






# ఆపదలో ఉన్న మహిళలకు అస్త్రం 'శక్తి' యాప్

**(మొదటి పేజీ తరువాయి)**వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ఒక అస్త్రంలా పనిచేస్తుందని, ఆపద సమయంలో తక్షణ సహాయానికి ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి టీమ్ వివరించింది. ఎస్.ఓ.ఎస్ బటన్ లేదా డయల్ 112 ద్వారా ఫిర్యాదు చేసిన వెంటనే, 10 నిమిషాల్లో సంబంధిత పోలీస్ అధికారులు మహిళల చెంత చేరుకుని రక్షణ చర్యలు చేపడతారని హామీ ఇచ్చారు. యాప్ వినియోగం, సేవలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై విస్తృత స్థాయిలో మహిళలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని శక్తి టీమ్ పిలుపునిచ్చింది.





# ప్రభుత్వ ఎజెండా నా.. సొంత ఎజెండా నా?

**(మొదటి పేజీ తరువాయి)**సౌత్ జోన్ సంబంధించినటువంటి కొన్ని గేమ్స్ కి కాంపిటీషన్ నిర్వహించి సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులను యోగివేమన విశ్వవిద్యాలయం తరపున వారిని శిక్షణ ఇచ్చి కాంపిటీషన్స్ కి పంపించడం జరుగుతుంది. ఆ సర్టిఫికెట్ ద్వారా ఎంతోమందికి సచివాలయాల్లో ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగాలు పొందేటువంటి అవకాశాన్ని కూడా క్రీడల వల్ల పొందవచ్చు. కాబట్టి క్రీడా నైపుణ్యం కలిగి ఉన్న రాజంపేట డిగ్రీ కాలేజీలో విద్యార్థిని విద్యార్థులు ఇప్పటివరకు పిడి లేకపోవడం వల్ల వారి యొక్క క్రీడా భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. అయితే చాలాచోట్ల ఇదే విధంగా పీడీలను భర్తీ చేసుకొని ఆ డిగ్రీ కాలేజ్ నుండి యూనివర్సిటీ నిర్వహించే క్రీడల్లో పాల్గొని ఎంతోమంది స్పోర్ట్స్ కోటాలో ముందుకెళు_న్నారు. మరి ఇప్పుడు జరిగే గేమ్స్ లో రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కు సంబంధించిన విద్యార్థులు పాల్గొనక పోయిన నష్టం లేదని ప్రిన్సిపల్ ఆలోచిస్తున్నారో, లేక అసలు డిగ్రీ కాలేజ్ కు ఫిజికల్ డైరెక్టర్ అవసరం లేదు అనుకుంటున్నారో, లేక నేను ప్రిన్సిపల్ కాబట్టి నాకు అవసరం ఉన్నప్పుడు నియమించుకుంటాలే ప్రభుత్వ ఆదేశాలు నేనెందుకు పాటించాలని అనుకుంటున్నారో తెలియదు కానీ పార్లమెంట్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్ లేడంటే మరి ఆ కాలేజీ ప్రిన్సిపల్ నిర్లక్ష్యం ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

## సొంత ఏజెండా ఏమైనా అమలు చేస్తున్నారా

మామూలుగా ఫిజికల్ డైరెక్టర్ ను నియమించుకోవాలంటే తప్పనిసరిగా ఎవరైతే అత్యుత్తమ అర్హత గల వారిని నియమించుకోవాలి. అయితే నేటి వరకు అటువంటి దాఖలాలు కనిపించకపోవడం, కనీసం నోటిఫికేషన్ వచ్చినట్లు పత్రికా ప్రకటన ఇవ్వకపోవడం, త్వరితగతిన ఫిజికల్ డైరెక్టర్ నియామకం కేటాయించేందుకు ప్రిన్సిపల్ సుముఖత చూపకపోవడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ విధి విధానాల ప్రకారం వ్యవహరించకుండా మిగిలిన ప్రాంతాల్లో నియామకాలు జరిగిన మరి రాజంపేటలో ఎందుకు జరగలేదని, ఇలా నిర్లక్ష్యం వహించడం వలన డిగ్రీ కళాశాలలో ఉన్న క్రీడాకారుల భవిష్యత్తు దెబ్బతింటుందని పలువురు తెలియజేస్తున్నారు. మరి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికైనా ప్రిన్సిపల్ నోటిఫికేషన్ జారీ చేసి అర్హత ఉన్నవారికి ఫిజికల్ డైరెక్టర్ గా అవకాశం ఇస్తారో లేక సొంత ఎజెండా అమలు చేస్తారో వేచి చూడాలి. మొత్తానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఏడాదికి మాత్రం యూనివర్సిటీలో పాల్గొనేందుకు పిడి లేకుండానే క్రీడాకారులు వెళ్లిన ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇంతకీ దీనికి కారణం నిర్లక్ష్యమా లేక మరేమైనా ఉందో.



## ఘనంగా మాజీ ఎంఎల్‌ఏ చింతల రామచంద్రారెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరిలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎన్ ఎస్ కళ్యాణ మండపంలో నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలికిరిలోని బీడి కాలనీ వద్ద ఎన్ ఎస్ కళ్యాణమండపం లో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కలికిరి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్ కుమార్ రెడ్డి, నాయకులు రత్నశేఖర్ రెడ్డి, ఎం ఐ హనీఫ్, శివాజీ, భాస్కర్ రెడ్డి , వెంకటపతి, ఎస్.టి.డి హరి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, ధనుంజయ, బాబు రెడ్డి, మహేంద్ర రెడ్డి, ద్వరకనాథ రెడ్డి, ఇస్తియాక్, నూరు, వేణుగోపాల్ రెడ్డి, రవీంద్ర నాథ్ రెడ్డి , శామ్యూల్, నరేష్, యుగంధర్, హసన్ అలి, ముని రెడ్డి, జాహిద్, గణేష్, జగన్మోహన్, సహదేవ, రామ, రఘు, రామచంద్ర, ఆటో విజయ్, ఆఫ్రిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు



**పుల్లంపేట,మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలం కేతరాజుపల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 206 లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు చెయ్యకూడదు అని రెవెన్యూ అధికారులు తహసీల్దార్ పుల్లారెడ్డి సూచనల మేరకు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.ఇటీవల ఈ భూమిలో వివాదాలు ఎక్కువ కావడం,పిర్యాదులు వస్తుండడంతో ఈ మేరకు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలియజేశారు.

## వెంకటేశ్వర స్వామికి అభిషేక పూజలు



**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం ఆరోగ్య పురం లో ఎన్ జే ఆర్ కాలనీలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు అమృనాయక్ తెలిపారు మొక్కుబడులలో భాగంగా పలువురు తలనీలలో సమర్పించుకున్నారు వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు చేయించారు భక్తులకు తీర్థప్రసాదాల ను అందజేసినట్లు అర్చకులు తెలిపారు ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయ స్వామిని దర్శించుకుని నారికేళం సమర్పించారు

## జగన్మోహన్ రాజు పర్యటన విజయవంతం చేయండి

### -మండల అధ్యక్షుడు కల్లె రెడ్డప్ప



**సుండుపల్లి మేజర్ న్యూస్:** ఈనెల 15 సోమవారం నాడు మధ్యాహ్నం 2 గంటలకు రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జిగా నిర్మితులైన చమర్తి జగన్మోహన్ రాజు మొదటిసారిగా టి. సుండుపల్లి మండలానికి విచ్చేస్తున్నారు ఆయన పర్యటన విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు కల్లె రెడ్డప్ప పేర్కొన్నారు మధ్యాహ్నాము 2 గంటలనుండి బైరాగుట్ట ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి సుండుపల్లి టౌన్ రాయచోటి రోడ్డు నందు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ వరకు ర్యాలి జరుగుతుందని కావున టి. సుండుపల్లి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బి.జె.పి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు మండల ప్రజలు ఈ ర్యాలి నందు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## రాజబోయిన సెల్వం కుమార్‌పై అగ్రవర్ణాల దాడిని ఖండిస్తూ సమావేశం



**రైల్వే కోడూరు న్యూస్:** రైల్వే కోడూరు నియోజక వర్గం పుల్లంపేట మండలం, భారతీయ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పుల్లంపేట మండల కార్యదర్శి రాజబోయిన సెల్వం కుమార్ పై అగ్రవర్ణాల వారు చేసిన దాడిని ఖండిస్తూ, టేబుల్ సమావేశాన్ని జరిగింది, ఈ సమావేశానికి, కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గం ఇన్చార్జి గోశాల దేవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఎన్ శాంతయ్య, కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు పిఎల్ నరసింహులు, టి రాధాకృష్ణ, అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా అధ్యక్షుడు పండుగల మణి, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ, ఈ సందర్భముగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాల శాంతయ్య, మాట్లాడుతూ, సిపిఐ పురంపేట మండల కార్యదర్శి సెల్వకుమార్ పై దాడి చేసిన, మల్లు రాజారెడ్డి, వెంకటసుబ్బయ్య, మరియు ఇతరులను, అరెస్టు చేయాలి అన్నారు, దాడి జరిగి రెండు రోజులు జరుగుతున్న ఇంతవరకు పుల్లంపేట ఎస్సై గారు దాడి చేసిన వారిని ఆచూకీ ఎక్కడ ఉంది అని తెలుసుకోని పరిస్థితిలో ఈ ఎస్ ఐ గారు ఉన్నారు, ఎస్సై గారు ఒకటి అడుగుతున్నా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ అయినటువంటి వారు అయినా అగ్రవర్ణాలపై దాడి చేస్తే, పట్టనట్టు వ్యవహరించడం మంచి పద్ధతి కాదని అన్నారు, ఒక దళితుడుపై దాడి జరిగి రెండు రోజులు కావస్తున్న కూడా ఒక ఎస్ఐ గా అక్కడికి పోయి ప్లేస్ పరిశీలన చేసి విచారణ చేయవలసినటువంటి ఎస్ఐ గారు ఇంతవరకు దాడి చేసిన కాడికి మీరు ఎందుకు పోలేదు మేము ప్రశ్నిస్తున్నాము, అంటే రాజకీయ ఒత్తులు వలన లేకపోతే దళితులు ఏంటి లే అని నిర్లక్ష్యం వలన అని మేము అడుగుతున్నాము, రేపు మధ్యాహ్నము లోపల ముగ్గురు నిందతులను పట్టుకొని శిక్షించక పోతే అఖిలపక్ష నాయకులను అందరము కలిసి పోలీస్ స్టేషన్ ఎదురుగా భారీ ఎత్తున అన్ని పార్టీలను ప్రజాసంఘాల అధ్యక్షులను కలుపుకొని భారీ ఎత్తున జన సమీకరణ నిరసన కార్యక్రమం తెలియజేస్తామని ఎస్సైను హెచ్చరిక చేస్తున్నాం.

# దళిత రణభేరిని విజయవంతం చేయండి



**సుండుపల్లి మేజర్ న్యూస్:** బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్ అధ్యక్షతన ఈనెల 24న ధర్నా చౌక్, గాంధీనగర్, విజయవాడలో జరిగే దళిత రణభేరి కార్యక్రమాని దళిత బిడ్డలు తరలిరావాలని అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ వెంకటరమణ, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు యుగంధర్ లు కోరారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుండుపల్లి మండలంలోని పెద్ద మాదిగపల్లి, రాయవరం, పింఛ గ్రామాలలో పర్యటించి దళిత రణభేరి గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గత వైసిపి పరిపాలనలో, ప్రస్తుత టిడిపి పరిపాలనలో దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా విజయవాడలో దళిత రణభేరి కార్యక్రమం జరుగుతుందన్నారు. వైసిపి అయినా టిడిపి అయినా మతోన్మాద ముకల మధ్య దళితులకు జరుగుతున్న అన్యాయాలను దాడులను అరికట్టేందుకు ఈ కార్యక్రమం అన్నారు. దేశంలో అత్యధికంగా దళితులపై దాడులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్నాయన్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నయి కానీ, దళితులపై హత్యలు, హత్యాచారులు, దాడులు, దౌర్జన్యాలు, ఆగడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కార్యదర్శి పెద్దివిటి నరసింహులు, రాయచోటి అసెంబ్లీ అధ్యక్షుడు నాగేశ్వర్, పట్టణ అధ్యక్షుడు మహేష్, ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమంగా మైనింగ్ అనుమతులను రద్దు చేయాలి

### - కూటమి ప్రభుత్వానికి 8 పల్లెల ప్రజల విజ్ఞప్తి

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,ముసలికుంట పంచాయతీ రామానాయక్ తండా 51 సర్వేనెంబరులో మైనింగుకు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మైనింగ్ అంటే తెలియని గిరిజన గడ్డపై పెద్దిరెడ్డి కుటుంబీకుల ప్రోత్సాహంతో అప్పట్లో అనుమతులు తెచ్చుకున్నారు.దీనిపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,మంత్రి కొల్లు రవీంద్ర స్పందించి వెంటనే విచారణ మైనింగ్ మాఫియాపై విచారణ చేసి అనుమతులు రద్దుచేయాలని,అనుమతులిచ్చిన సంబంధిత అధికారులపై వెంటనే చర్య తీసుకోవాలన్నారు.ఇక్కడి ప్రజలు కొద్దిగా తెలియగానే,గగ్గోలు పెడుతున్నారు.మైనింగుకు అనుమతులిస్తే పెద్దమండ్యం మండలం,ముసలికుంట గ్రామం సమీపంలోని రామానాయక్ తండా,బండక్రింద తండా,గొనుపోతుల తండా,చెరుక్రిందపల్లి,గుడిసి వారింపల్లి ఇలా సుమారు 8 గ్రామాలు ప్రజల జీవనస్వరూపం మారిపోతుందన్నారు.పొలాలు వ్యవసాయానికి పనికిరాకుండా పోతాయన్నారు.కిలో మీటరు కు దగ్గరలో ఉన్న గ్రామాలు మైనింగ్ తెల్లరాయి ఉందంటే పంట పండినట్టేనని,అదే జరిగితే గ్రామాలు వదిలి వెళ్లే పరిస్థితి నెలకుంటుందన్నారు.స్థానికంగా ఉన్న వైసీపీ నేతలు తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డితో మైనింగ్ చేయడానికి సిద్ధమవుతున్నారని,ఈ తెల్ల గుట్టపై కన్నుపడిందని ఆరోపించారు.గత వైసీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనుమతులతో చకచకా మూడో కంటికి తెలియకుండా మైనింగ్ జరిగిపోయే ప్రమాదం ఉందన్నారు.దీనిపరిధిలో చుట్టు ప్రక్కల సుమారు 3000 కుటుంబాలు 8 గ్రాములు ఉన్నాయన్నారు.ఇందులో ఎక్కువగా నష్టపోయేది గిరిజనులే,మైనింగ్ పంట ఉందంటే అక్కడ గనులు త్రవ్వకాలు జరిగితే అక్కడి నైసర్గిక స్వరూపం,వాతావరణ కాలుష్యం,పాడి పంట,ఏ స్థితిలో ఉంటుందో అందరికీ తెలిసిందన్నారు.అక్రమ సంపాదన కోసం 2023లో గనుల శాఖ వ్యవహారం ఇప్పటికే రచ్చకెక్కిన విషయం తెలిసిందే.మైనింగ్ 20 సంవత్సరాలు లీజుకు ఇవ్వడం ఇక త్వరలోనే పనులు మొదలు పెట్టనున్నారని తెలిసి చుట్టూ ప్రక్కల ఉన్న గిరిజను లు,గిరిజనేతరులు,రైతులందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మైనింగ్ అనుమతులను వెంటనే రద్దుచేసి న్యాయం చేయాలని 8 గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.



# అవినీతి రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలి

– ఛలో మదనపల్లి కార్యక్రమంలో ప్రజలకు అవగాహన – యాంటీ క్రైమ్ బ్యూరో మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు సైద్ మీర్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దామని,అవినీతి అధికారులను నిలదీద్దామని యాంటీ క్రైమ్ బ్యూరో అఫ్ ఇండియా మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు సైద్ మీర్ పిలుపునిచ్చారు.శనివారం స్థానిక బైపాస్ రోడ్డులో ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్ నందు యాంటీ క్రైమ్ బ్యూరో అఫ్ ఇండియా ఛలో మదనపల్లి బహిరంగ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు అన్నిరంగాల్లో అవినీతి పెచ్చు మిరిపోయిందని,దీనిపై తాము రాజీలేని పోరాటం సాగిస్తున్నట్లుప్రకటించారు.ముఖ్యంగా వృత్తి,ఉద్యోగ, వ్యాపార,వాణి జ్య వర్గాలలో అవినీతికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.అవినీతిపై అనేక విధాలుగా పోరాటం సాగించడంతో పాటు,కోర్టుల్లో కేసులు వేయడం జరిగిందని గుర్తుచేశారు. మరి కొందరిపై హైకోర్టులో కేసులు వేశామన్నారు.ఏపిని అవినీతి నిరోధక రాష్ట్రంగా తీర్చిదిద్దడమే యాంటీ క్రైమ్ బ్యూరో అఫ్ ఇండియా లక్ష్యమని వెల్లడించారు.ఇందులోభాగంగానేఛలోమదనపల్లి కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించామ న్నారు. ఇప్పటి వరకు 1040 మంది అవినీతి అధికారులను గుర్తించడం జరిగిందని తద్వారా 77 వేల 850 కోట్లు అవినీతి జరిగిందని ప్రకటించారు. ఇందుకు సంబందించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయిని తెలిపారు.ఈ విషయాన్ని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. అయితే అవినీతినివెలికితీసేక్రమంలో తనపై కొన్ని వ్యవస్థలు అనేక రకాల దాడులు చేయడమే కాకుండా కేసులు నమోదు చేశారని గుర్తుచేశారు.కాగా అవినీతి అధికారులను రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అవినీతిపరులనుండికొట్లాదిరూపాయలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాకారం చేయడం సుసాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఐ.హెచ్.ఆర్. పిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ,హజరత్ హాఫిజ్ ఒఖారి మహమ్మద్,హైకోర్టు న్యాయవాదిజె.మనోజ్‌కుమార్,రాయలసీమ ఎస్సి, ఎస్టీమహిళా సంఘం అధ్యక్షురాలు విజయ కుమారి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కె.హనుమంతు పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# జనసేన పార్టీ ఎమ్మెల్సీను కలిసిన సాయినాథ్



**ములకలచెరువు, మేజర్ న్యూస్** : తంబల్లపల్లె నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ శనివారం విజయవాడ మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ మీడియా అధినేత మరియు జనసేన పార్టీ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ లను శాలువాతో సత్కరించి మర్యాద పూర్వకంగా కలిసి తంబళ్ళపల్లె నియోజకవర్గ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పోతుల సాయినాథ్ మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని జనసేన పార్టీ ఎమ్మెల్సీ తెలిపారని అన్నారు.

# విశ్వం కళాశాలలో క్యూస్పైడర్ కంపెనీ క్యాంపస్ డ్రైవ్



– 38 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బెంగుళూరు నగరంలోని క్యూ స్పైడర్ ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ అప్టిట్యూడ్,గ్రూప్ డిస్కషన్,పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా 38 మందిని ఎంపిక చేశారన్నారు.అధిక ప్యాకేజీ 3.5 లక్షల నుండి 9 లక్షల వరకు ఉంటుందని,ఎంపికైన విద్యార్థులు సాఫ్ట్వేర్ డెవలపర్,సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా ఉంటారని తెలిపారు.2025-26 విద్యా సంవత్సరంలో కళాశాలకు టాప్ కంపెనీలు ఇంటర్వ్యూలు, ప్లేస్మెంట్స్ కోసం వస్తాయని విద్యార్థులు తమ నైపుణ్యాలను చక్కగా ఉపయోగించుకొని అధిక ప్యాకేజి స్థాయి ఉద్యోగాలు సాధించాలని తెలియజేశారు. విశ్వం గ్రూప్స్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో గ్రామీణస్థాయి నుండి వచ్చిన విద్యార్థులు ఇలాంటి ఉన్నత స్థాయిలో జరిగే ఉద్యోగ నియామకాలు ద్వారా విద్యార్థులు తమ జీవితాలకు పూల బాటలు వేసుకోవచ్చని,విశ్వం కాలేజీలో క్యాంపస్ ప్రతి వారము ఒక కంపెనీ వస్తూ ఉంటా యని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని విద్యార్థులకు తెలిపారు.ఉద్యోగాలకు ఎంపికయిన విద్యార్థులందరికీ విశ్వం మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ అధ్యాపకులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టీఎస్ గౌస్ బాషా, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్ అన్ని విభాగాల హెచ్.ఓ.డీస్,డీన్స్,అధ్యాపకు లు మరియు బి.టెక్ చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.



# వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలక్ట్ గవర్నర్‌గా చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** తిరుపతిలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 302కాబినెట్‌సమావేశం జరిగినది. శరత్ కుమార్ రాజు,వైస్ ప్రెసిడెంట్ (2024) ఆధ్వర్యంలో సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు వారి నడక,45 నిముషాములు నడుచుట వలన బీపీ,షుగర్,కోలేస్ట్రాల్ తగ్గి ఆరోగ్యముగా ఉండడానికి నడక సహకరిస్తుందని తెలిపారు.వాకర్స్ ఇంటర్నేషనల్ నందు డిస్ట్రిక్ట్స్ గవర్నర్స్ ,రీజినల్ కాన్సిలర్స్,ఏరియా వైస్ ప్రెసిడెంట్స్,చైర్ పర్సన్స్ పదవులు అదిరో హించుటకు ఏరియా వైస్ సెలెక్ట్ చేయడం కోసం సమావేశం నిర్వహించారు, డిస్టిక్ 302.గవర్నర్‌గా చేజర్ల సుబ్రహ్మణ్యం రాజుని ఎన్ను కోవడం జరిగినది.ఈ సమావేశంలో ఎలక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవిరాజు, డిస్టిక్ గవర్నర్ మాధవనాయుడు,పాస్ట్ వైస్ ప్రెసిడెంట్స్ కోనేటి రవిరాజు,శరత్ కుమార్ రాజు,వేళూరు నుండి వినాయగం, మనోహర్, పాండ్యన్,రమేష్ పుత్తూరు నుండి మునికృష్ణ,రామ్మోహన్ వర్మ వాకర్స్ సభ్యులు శంకర్ రాజు,సురేష్ రాజు,పాల్గొని చేజర్ల వారికి అభినందనలు తెలియ జేశారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**పీలేరు మేజర్ న్యూస్ :** కలికిరి పట్టణంలో నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై సేవలందించే పీలేరు మాజీ శాసనసభ్యులు శ్రీ గౌరవ చింతల రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్నటువంటి పేషెంట్లకు పండ్లు, బెడ్డు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గురూజీకి దసరా మహోత్సవ ఆహ్వానం

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట లో వెలసిన శ్రీ వీరచౌడేశ్వరి దేవి ఆలయంలో 2025 దసరా శరన్నవరాత్రి మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించడానికి తోగట వీర క్షత్రియ కుల గురువు శ్రీ శ్రీ శ్రీ పుష్పండజ దివ్యజ్ఞానానంద గురూజీ బెంగళూరులోని గురూజీ ఆశ్రమానికి ఉప్పు రామచంద్ర ఆలయ అధ్యక్షుడు మరియు పట్టేం శంకర్ (ఆర్కే) ఆలయ గౌరవ అధ్యక్షుడు ఆదేశాల మేరకు గట్టు వీరయ్య ఆలయ ఉప కోశాధికారి వెళ్లి గురూజీని కలిసి 2025 దసరా శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది.



# హైదరాబాదులో లడ్డువేలంలో లడ్డు దక్కించుకున్న చిట్వేలి వాసి



రెండు లక్షలకు వినాయకుని ప్రసాదం దక్కించుకున్న అనిల్ చౌదరి, సతీమణి శివాని

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** ఇటు మధ్యకాలంలో వినాయక చవితి సంబరాలు అంబరాన్నంటిన విషయం అందరికీ తెలిసిందే అత్యంత వైభవంగా నిర్వహించే వినాయక స్వామి నవరాత్రులు హిందువులకు ఆరాధ్య దైవమైన గణనాథుని అన్ని వర్గాల ప్రజలు పూజిస్తారు. ఇదే కోవలో అన్నమయ్య జిల్లా, చిట్వేలి మండలానికి చెందిన అనిల్ చౌదరి, హైదరాబాదులోని బాచుపల్లి, నెస్టెల్లా అరవింద్ గ్రేటెడ్ కమ్యూనిటీలోజరిగినవినాయకఉత్సవాలలో పోటాపోటీగా లడ్డు వేలం పాటలో పాల్గొన్నారు. అత్యంత అద్భుతంగా11 రోజుల పాటు జరిగిన వినాయకుని సంబరాలు పదోవ రోజు భారీ అన్నదానం, 11వ రోజు విఘ్ననాయకుని లడ్డు ప్రసాదాన్ని రెండు లక్షల రూపాయలకు స్వామివారి ఎదుట వేలంపాటలు అనిల్ చౌదరి , భార్య శివాని,సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మకానికి ప్రతిరూపం వినాయకుడు అన్నారు. భగవంతుని నమ్మి ఆయన ప్రసాదాన్ని అన్నమయ్య జిల్లాకు తీసుకువెళ్లాలన్న ముఖ్య ఉద్దేశంతో ఆయన ప్రసాదాన్ని వేలంపాటలో సొంతం చేసుకున్నందుకు మనసుకు చాలా ఆనందం కలిగిందన్నారు. ఆ ప్రసాదాన్ని గ్రేటెడ్ కమ్యూనిటీలో ఉన్న వారందరు కూడా పంచి పెట్టడం జరిగిందన్నారు. స్వగృహానికి తీసుకువచ్చి పంట పొలాలలో నివాసం ఉంటున్న చుట్టుపక్కలప్రజలకుప్రసాదాన్ని అందజేశామన్నారు. హైదరా బాదులో వినాయక చవితి అంటే అందరికీ తెలిసిన మాటే అని అంత వైభవాన్ని సంతరించుకున్న చోట ఆ భగవంతుడి ప్రసాదం అందిన చోట అది మహా ప్రసాదంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో చిట్వేలికి చెందిన పలువురు పాల్గొనడంతో పాటు ఉమ్మడి కడప జిల్లాకు చెందిన వారు కూడా గ్రేటర్ కమ్యూనిటీలో ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర డైరెక్టర్లకు ఘన సన్మానం

దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం





**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా దేవ నగర్ లోని రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ (నంద్యాల)గా నియమించబడిన శ్రీ దూదేకుల దస్తగిరి స్వగృహంలో దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పగిడాల సిద్దయ్య అధ్యక్షతన స్టేట్ డైరెక్టర్ (రాజంపేట)గా నియమితులైన డాక్టర్ నాగూరు వీరభద్రుడుకి శాలువా కప్పి పూల మాలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రామీణ వైద్యుడు మాధవరం 1 గ్రామంలో 35 సంవత్సరాల నుంచి గ్రామీణ వైద్యం చేసుకుంటూ తెలుగుదేశం పార్టీకి క్రియాశీల సభ్యుడిగా ఉంటూ బూతు స్థాయి నుంచి ఎదిగి మండల స్థాయి నియోజకవర్గస్థాయి పార్టీ పదవులు అలంకరించి అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయి నూర్ భాషా దూదేకుల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన గ్రామీణ వైద్య మిత్రుడు డాక్టర్ నాగూరువీరభద్రుడుకి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ మహబూబ్ కరీంసాహెబ్ (బనగానపల్లె ), శ్రీ దస్తగిరి (నంద్యాల)ను కూడా ఈ సంఘం వారు సన్మానం జరిపారు. ఈ సందర్భంగా నాగూరు వీరభద్రుడు మాట్లాడుతూ మన దూదేకుల సామాజిక వర్గానికి ఎనలేని కృషిచేసిన పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ దూదేకుల గవర్నమెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సంఘం వారిని మరియు ఇతర వేరే సంఘాల వారిని పరిగణలోకి తీసుకొని వారు సూచించే సలహాలతో గవర్నమెంట్ ద్వారా ఎటువంటి సహాయ సహకారాలకైనా నేను ముందుంటానని మనమందరం ఐక్యతగా ఉండి ప్రభుత్వ పథకాలను, రాయితీలను ప్రతి ఒక్కరికి చేరవేసే విధంగా శాయ శక్తుల కృషి చేస్తానని వారు తెలియజేశారు.



# పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు



పిల్లలకు టీకాలు వేస్తున్న దృశ్యం

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని అంగన్వాడీ కేంద్రాల నందు ప్రతి శనివారం పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడంలో భాగం గా నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ లో గలఇసుకపల్లి అంగన్వాడీ కేంద్రం నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకట నారాయణ ఆధ్వర్యంలో శనివారం ఇసుకపల్లి అంగన్వాడీ కేంద్రం పరిధిలో గల చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగాసిహెచ్ఓవెంకటనారాయణమాట్లాడుతూపుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి అని,అలా వేయడం వల్ల పిల్లల వ్యాధి నిరోధక శక్తి ఎదుగుదలకు దోహదం చేస్తుందిఅనిఅన్నారు ఆశాలు, అంగన్వాడీ టీచర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు ఫుల్ రష్..

**నందలూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా అమలు చేసిన ఉచిత బస్సు ( స్రీ శక్తి) కోసం ప్రజలు ఎగబడుతున్నారు. రెండు రోజులు సెలవలు రావడంతో మహిళా ప్రయాణికులు పురుషులకు పోటీ పడి ప్రయాణాలు చేస్తున్నారు. ఏ బస్ స్టాండ్ చూసిన మహిళలు దర్శనం ఇవ్వడం గమనార్హం. మాములు రోజులో సెలవలు వస్తె బస్సులు ఖాళీగా కనపడేవి, ప్రస్తుతం ఆ పరిస్థితి కనబడడం లేదు. ఉదయం నుండి బస్ లు కిక్కిరిసి ఉండడం జరుగుతుంది. రాష్ట్ర ప్రవేశ పెట్టిన పథకాలలో ఈ పథకం సూపర్ హిట్ అని మహిళలు అంటున్నారు.


బస్ కోసం దూసుకెళ్తున్న మహిళలు

# ప్రాచీన జానపద నాట్యం కలలు అంతరించిపోకూడదు

ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా స్థాయిలో జరిగిన కళా ఉత్సవ్ 2025 పోటీలలో పీ.ఎం.శ్రీ. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ నందు పదవ తరగతి విద్యార్థిని టి.ఈశ్వరి నాట్యంలో తృతీయ బహుమతి పొందడం జరిగిందని శనివారం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. దుర్గరాజు తెలిపారు. ప్రాచీన జానపద కలలు పూర్వికులు మనకు ఇచ్చినటువంటి గొప్ప వరాలు అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనఉందని,కలలుమనదేశసంస్కృతి- సాంప్రదాయాలనుతెలియజేస్తాయనివిద్యార్థులకు చదువుతో పాటు ఇలాంటి వాటిలో కూడా నైపుణ్యం ప్రదర్శించాలని అన్నారు. జిల్లాస్థాయిలో వివిధ అంశాలకు సంబంధించి విద్యార్థినీ విద్యార్థులు కళా ఉత్సవ్ - 2025 పోటీలలో పాల్గొనగా టి.ఈశ్వరికి క్లాసికల్ డాన్స్ నందు తృతీయ స్థానం లభించడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రము మెమెంటు అందుకోవడం జరిగింది. విద్యార్థిని టి.ఈశ్వరీని మరియు గైడ్ టీచర్ ఆంగ్లభాష ఉపాధ్యాయురాలు శ్రీమతి శ్రీకాంతి, మరో గైడ్ టీచర్ తెలుగు భాష ఉపాధ్యాయురాలు శ్రీమతి విజయలక్ష్మిలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు పేరెంట్ కమిటీ చైర్మన్ - సభ్యులు అభినందించడం జరిగింది.




# ఈనెల 22 నుంచి శ్రీ సప్పలమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

- జయప్రదం చేయాలని సర్పంచ్ బండపల్లె ఈశ్వరమ్మ పిలుపు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని సీటీఎం క్రాస్ రోడ్డు నందువెలసినశ్రీసప్పలమ్మ అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు సర్పంచ్ బండపల్లె ఈశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం అమ్మవారికి అభిషేకం,అలంకరణ వేడుకగా నిర్వహించబడునన్నారు. ఇందులో భాగంగా పాలు,పెరుగు, తేనె,చందనం, కొబ్బరి నీళ్లు, ఇతర పండ్ల రసాలతో విశేషంగా అభిషేకం చేస్తారన్నారు .అదేవిధంగా మహా మంగళహారతి,తీర్థ ప్రసాద వినియోగం వుంటుందన్నారు. అక్టోబరు 2వ తేదీ విజయదశమినాడు అమ్మవారికి ప్రత్యేక పూజలు,దుర్గాష్టమి రోజున చండీ హెూమం నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ ఈశ్వరమ్మ కోరారు..

# అండర్ 19 ఎంపికలలో మోడల్ స్కూల్ సత్తా



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** ఆర్ ఎస్ స్పోర్ట్స్ కోడూరులో ఎస్ జి ఎఫ్ అండర్ 19 టైక్వాండో బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగంలో మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు సత్తా చాటారు. రిషిత్ వర్మ టెన్త్ క్లాస్, కార్తిక నైన్త్ క్లాస్ అత్యధిక ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ముఖ్యఅతిథిగా చంద్రమోహన్ రాజు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ, శారదా, రవిశంకర్ రాజు, సుబ్బరాజు పాల్గొన్నారు. ఎస్ జి ఎఫ్ అండర్ 19 స్కేటింగ్ గర్ల్స్ సెలక్షన్స్ లో మనోజ్ఞ రాజ్ టెన్త్ క్లాస్ అత్యధిక ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈసందర్భంగాక్రీడాకారులనుపాఠశాలసిబ్బంది అభినందించారు.



# జాతీయ లోక్ అదాలత్‌లో 1601 కేసులు పరిష్కారం

3వ అదనపు జిల్లా న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్




**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేటలో జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో 3 బెంచ్ లను ఏర్పాటు చేయటం జరిగింది అని 3 వ అదనపు జిల్లా న్యాయ మూర్తి. ప్రవీణ్ కుమార్ తెలిపార్, మొత్తం1601 కేసులను పరిష్కరించ కలక్షీదారులకు .61,79,430/- చెల్లించే విధంగా అవార్డులను జారీ చెయ్యటం జరిగింది. జ ఎఫ్‌సిసీఎం కోర్టులో 1590 క్రిమినల్ కేసులు 2 సివిల్ కేసులు పరిష్కరించడం జరిగింది, ప్రమాదాలకు సంబంధించిన కేసులను2వ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టులో పరిష్కరించడమైంది, పి ఎల్ ఈ కేసు లను కూడా పరిష్కరించడం జరిగింది, చాలాకాలం పెండింగ్‌లో ఉన్న కుటుంబ సభ్యుల భూ సమస్యలను పరిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమం లో బార్ ప్రెసిడెంట్ పి ఎల్ సి. హనుమంత్ నాయుడు భోజన ఏర్పాట్లు చేశారు, ఏపీపీ. రామకృష్ణ, ఏ జి పి. మౌనిక న్యాయవాదులు, వి.వి రమణ, మౌలానా, భారత్ రెడ్డి, కాశి విశ్వనాథ్, తౌఫిక్ మరియు సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## విస్తృత వాహనాలు తనిఖీ చేసిన సీఐ బాబు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట తనిఖీ కేంద్రం సమీపాన శనివారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు విస్తృత వాహనాలుతనిఖీచేపట్టారుఈసందర్భంగాసీఐ బాబు శనివారం మాట్లాడుతూ కడప ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో కడప డిఎస్పి వెంకటేశ్వర్లు సూచన మేరకు కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట ఫారెస్ట్ తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టగా ద్విచక్ర వాహదారుల పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనదారులకు ఒక్కో ద్విచక్ర వాహనానికి 185, రూ చొప్పున ఫైన్ వేశామనితెలిపారువాహనదారులుప్రతిఒక్కరుహెల్మెట్ ధరించాలని సూచనలు అందించారుఈకార్యక్రమంలో సిద్ధవటం, ఒంటిమిట్ట పోలీసులు పాల్గొన్నారు

## కాకర్ల రామచంద్రయ్య పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన కస్తూరి




**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని మంగళంపల్లి గ్రామానికి చెందిన కాకర్ల రామచంద్రయ్య నిన్నటి రాత్రి విధి వక్రీకరించి ప్రమాదవశాత్తు స్వర్గస్తులైనందున శనివారం వారి స్వగృహం నందు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రుద్ధాంజలి ఘటించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అదేవిధంగా కస్తూరి విశ్వనాథ నాయుడుతో పాటు ప్రముఖ న్యాయవాది కే జే పి రెడ్డయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల లారీ సుబ్బరాయుడు బాలు రామాంజులు, మాజీ జెడ్పిటిసి నాయుడోరి రమణయ్య, క్లస్టర్ ఇంచార్జ్ కాకర్ల రెడ్డయ్య కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీ : ఇద్దరి మృతి ఒకరికి గాయాలు

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగంపేట వద్ద ఉన్న చెన్నకేశవస్వామి దేవాలయం సమీపంలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. బెంగళూరు వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, ప్రధాన హైవే రోడ్డు దాటుతున్న సమయంలో ముగ్గురిని బస్సు ఢీకొట్టింది. వారు మంగళంపల్లికి చెందిన వారుగా అంకమ్మ (70), రామచంద్రయ్య (50) అక్కడికక్కడే మృతి చెందగా, మరొక వ్యక్తికితీవ్రగాయాలయ్యాయి. ఆవ్యక్తిని హాస్పిటల్ కు తరలించినట్లు స్థానికులు సమాచారంఇచ్చారు. ఈఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# టిడిపికి ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సేవలు అమోఘం

### - రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ప్రశంసలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నిమ్మనపల్లి క్రాస్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి,పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి కిషోర్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరికి కేక్ తినిపించారు. ఈ సందర్భంగా ఆర్.జె వెంకటేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కిషోర్ కుమార్ రెడ్డి అందరికీ ఆదర్శప్రాయుడని,అన్నమయ్య జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఉనికి ప్రశ్నార్థకమైనప్పుడు పార్టీ కార్యక్రమాలను ధైర్యంగా ప్రజల్లోకి తీసుకెళ్లాడని కొనియాడారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నాటి నుండి నల్లారి కుటుంబం మచ్చలేని కుటుంబమని నల్లారి అమర నాథ్ రెడ్డి మంత్రిగా,ఈ జిల్లా రాజకీయాలను శాసించారని,ఆయన సోదరులు కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా మంచి పరిపాలన ఉమ్మడి ఏపీలో చివరి ముఖ్యమంత్రిగా రాణించారని గుర్తుచేశారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి అరాచకాలను ఎండగట్టడంలో పెద్దిరెడ్డి వ్యతిరేకల్ని ఏకంచేయడంలోకిషోర్ కుమార్ రెడ్డి పాత్ర మరువలేనిదని కొనియాడారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో వైసిపి ఆగడాలను చెక్ పెట్టిన వ్యక్తి కిషోర్ కుమార్ రెడ్డి అని అధికారంలో లేనప్పుడు ధైర్యంగా ఆ నియోజకవర్గంలో పర్యటించడానికి సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని కార్యకర్తలకు మనోధైర్యం నింపారని,పీలేరు నియోజకవర్గంలో మహిళ పాలిటెక్నిక్ కళాశాల స్థలం కబ్జా కాకుండా ధైర్యంగా ధర్నాలు చేశారని,పీలేరులో అనేక భూ కుంభకోణాలను బయటపెట్టారని అటువంటి వ్యక్తి తెలుగుదేశం పార్టీకి దిశా,దశ నిర్దేశకులని పేర్కొన్నారు. కష్టకాలంలో అండగా ఉన్న కిషోర్ కుమార్ రెడ్డిని పార్టీ ప్రభుత్వంలో మంచి పదవి ఇచ్చిగౌరవించాలనిముఖ్యమంత్రికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు ప్రసాదించి భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందే విధంగా ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలోఅన్వర్ బాషా,రామచంద్రనాయుడు,మహేష్‌రెడ్డి ,నరసింహారెడ్డి,మల్లికార్జున,వేణు,శివకృష్ణ, శివారెడ్డి, గండికోట గణేష్,విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వాడ వాడలా పండగ వాతావరణంలా జరిగాయి. అందులో భాగంగా పీలేరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలుమహిళలు, నల్లారి అభిమానుల మధ్య కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టి నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అందరికి అండగా నిలిచారని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఏ సమస్య ఉన్నప్రభుత్వందృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కార మార్గానికి కృషి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా పీలేరు నియోజకవర్గంలోనే నల్లారి కుటు ంబం ఓ ప్రసిద్ధకుటుంబమనినియోజకవర్గఅభివృద్ధికిపరుగులు పట్టిస్తూ ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి ఉందని కొనియాడారు. పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో మహిళలు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేకంగా ముందు వరుసలో నిలిచారు. ఎమ్మెల్యే నల్లారి కిషోర్



కుమార్ రెడ్డికు ఆ కలియుగ వెంకటేశ్వర స్వామి ఆశీ స్సులతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఎన్నో ఉన్నత పదవులు చేపట్టి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, శ్రేణులు, అనుబంధ సంఘాలు మహిళలు కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# వినూత్న కంప్యూటర్ కోర్సులకు చక్కని వేదిక శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కంప్యూటర్ విద్యలో అగ్రగామిగా శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ ప్రసిద్ధికెక్కింది. పట్టణంలోని సొసైటీ కాలనీ నందు గల శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ నందు వినూత్నమైన కోర్సులు అందుబాటులో ఉన్నాయని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సి.అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి లాంగ్ టర్మ్ కంప్యూటర్ తరగతులు ప్రారం భిస్తున్నామని,డిసెంబర్31 వరకు జరుగుతా యన్నారు. ముఖ్యంగా పదవ తరగతి,ఇంటర్మీ డియట్ ఫెయిల్ లేదా డిస్కంటిన్యూ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నా మన్నారు. ప్రసిద్ధిగాంచిన ట్యాలీ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు వారిచే గుర్తింపు పొందిన మాసంస్థలో వినూత్నమైన కంప్యూటర్‌కోర్సులకుశిక్షణ ఇస్తున్నామన్నారు. ఏడిసీఏ,పి జిడిసీఏ, సి,సి, జావా,పైతాన్, ఎస్క్యూఎల్,ట్యాలీ ప్రైమ్,ఎంఎస్ ఆఫీస్, ఆఫీస్ ఆటోమేషన్,మ్యాట్ (మాస్టర్ అకౌంటెంట్ యూజింగ్ ట్యాలీ) వంటి జాబ్ ఓరియంటెడ్ కోర్సులలో ప్రముఖంగా శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు త్వరగా లభిస్తాయన్నారు. అదేవిధంగా ఈనెల 15వ తేదీన ఉదయం 10 గంటలకు కంప్యూటర్ కోర్సులు వాటి ప్రాధాన్యతపై ఉచిత డెమో ఇస్తున్నామని,ఈఅవకాశాన్నిమదనపల్లి నియోజకవర్గంవిద్యార్థులుసద్వినియోగంచేసుకోవాల న్నారు. మరిన్ని వివరాలకు శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ కార్యాలయాన్ని 9959993974 అనే మొబైల్ నెంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

- **ఈనెల 17 నుండి లాంగ్ టర్మ్ కంప్యూటర్ తరగతులు**
- **15న ఫ్రీ డెమోను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**
- **సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సి.అజయ్ కుమార్ వెల్లడి**

# పచ్చిమిర్చితో అనేక లాభాలంట్టున్న నిపుణులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** దేశంలో పండించే మిరపకాయలుతో అనేక లాభాలున్నాయనినిపుణులుసూచిస్తున్నారు. పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే సమ్మేళనం ఉంటుందని అంటున్నారు. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది. క్యాప్సైసిన్ మూలకం మిరపకా యలకు కారంగా కూడా ఉంటుంది. దీనితో పాటు పచ్చి మిరపకాయలు తినడం జీర్ణక్రియ, కంటి చూపు రోగనిరోధక శక్తికి ఉపయోగపడుతుంది. పచ్చిమిర్చి చర్మానికి చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. మొటిమలు, మచ్చలను తగ్గిస్తుంది. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని తాజాగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇందులో యాంటీ-ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్ సెల్ డ్యామేజ్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఇది అకాల వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. పచ్చిమిర్చి తినడం వల్ల జీవక్రియ వేగవంతం అవుతుంది. ఇది కేలరీలను త్వరగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది. కేలరీలను బర్న్ చేయడం బరువు తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. పచ్చిమిర్చి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది . ఇది గుండె ధమనులను ఆక్సీకరణ నష్టం నుండి రక్షిస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పచ్చిమిర్చి జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. దీన్ని తినడం



వల్ల గ్యాస్ట్రిక్ రసాలు త్వరగా విడుదలవుతాయి. ఇది ఆహారం త్వరగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. పోషకాలను సులభంగా గ్రహించడంలో కూడా సహాయపడుతుంది. పచ్చిమిర్చి తినడం వల్ల ముక్కు మూసుకుపోవడం తగ్గుతుంది. జలుబు లేదా అలెర్జీ వల్ల ముక్కు మూసుకుపోవడం వల్ల పచ్చిమిర్చి చాలా సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# మదనపల్లె జిల్లా ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలి

– ప్రజలలో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలి – కాంగ్రెస్ నేత రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో జిల్లా సాధనపై సమావేశం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో భాగంగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది.వైసిపి ప్రభుత్వం తన ఇష్టానుసారంగా చేసిన జిల్లాల పునర్విభజనను ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మదనపల్లె జిల్లా చేస్తామని హామీ ఇచ్చారని,ఈ విషయం ప్రజలందరికీ తెలుసునని మదనపల్లె జిల్లా సాధన ఉద్యమకారులు శనివారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించి ఈ విషయాన్ని గుర్తు చేశారు. మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటైనప్పటి నుంచి మదనపల్లికి ఒక్కసారి కూడా ఉపసంఘం అధికారికంగా రాలేదని,కనీసం తమ అభిప్రాయాలను తీసుకోలేదని వీరు ఆవేదన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అనుకూల పత్రికలలో కూడా కొత్త జిల్లాలపై కసరత్తు అన్న వచ్చిన



కథనాలలో ఎక్కడ కూడా మదనపల్లె జిల్లా ప్రస్తావన లేదన్నారు.జిల్లా ప్రతిపాదన ఉంటుందో లేదన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయని వీరు తెలియజేశారు. మార్కాపురం, అమరావతి,రంపచోడవరం కేంద్రంగా జిల్లాల ప్రతిపాదన జరుగుతున్నట్టుగా తెలుస్తుందే కానీ మదనపల్లి జిల్లాపై అడుగులు పడుతున్నట్లుగా కనిపించట్లేదని వీరు అనుమానం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మదనపల్లె జిల్లా సాధన సభ్యులు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి మదనపల్లి జిల్లాలపై జరుగుతున్న పరిణామాలను కూలంకషంగా చర్చించారు.ఇలాంటి అనుమానాలు వ్యక్తమయితే తిరిగి మదనపల్లి జిల్లా సాధన ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఈ పరిస్థితి ప్రభుత్వం తెచ్చుకోకూడదని వీరు హెచ్చరించారు. జరుగుతున్న పరిణామాలపై ఎమ్మెల్యే చొరవ చూపి మదనపల్లి జిల్లా ఆకాంక్షల నెరవేరేలా చూడాలని,అది వారి బాధ్యతఅని వీరు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిసికె పార్టీ బాస్ అధ్యక్షులు పిటిఎం శివ ప్రసాద్,సిపిఐ నాయకులు కృష్ణప్ప,బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు,మురళి,రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడుఎస్‌కే బాషా,టౌన్ మైనార్టీ నాయకులు మహబూబ్ పీర్,ఖాసిం వలి,బీసీ సంఘం నాయకులు జయ శంకర్,గిన్నెల మనోహర్ రెడ్డి,బాస్ నాయకులు తలారికృష్ణ,రవి,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్లారి సోదరుల పుట్టినరోజు వేడుకలు

**కలికిరి మేజర్‌న్యూస్:** నల్లారి సోదరుల పుట్టినరోజు వేడుకలు కలికిరిలో కూటమి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ధరణి హోటల్ దగ్గర సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో, కలికిరి అమర్నాథ్ రెడ్డి భవనం టిడిపి కార్యాలయంలో టిడిపి యువ నాయకుడు దినకర్ ఆధ్వర్యంలో సహకార బ్యాంకు చైర్మన్ నల్లారి చంద్రారెడ్డి, మాజీ



సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలతిలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నల్లారి సోదరులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాటర్ షెడ్ రవి, మల్లి రెడ్డి, కంభం వెంకటరమణారెడ్డి, మునోళ్ళ పల్లి వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్ సహదేవ రెడ్డి, పి వెంకటరెడ్డి వేంపల్లి అబ్దుల్ ఖాదర్, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ అస్లాం, వైజాగ్ భాష, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా యుటిఎఫ్ కార్యదర్శిల సమావేశం పీలేరులో జిల్లా అధ్యక్షులు హరిబాబు అధ్యక్షతన నిర్వహించడమైనది అధ్యక్షులు మాట్లాడుతూ విద్యారంగంలో అనేక సమస్యలు పేరుకుపోయాయని వాటిని వెంటనే పరిష్కరించాలని విద్యాశాఖ మాత్యులు శాఖకు సంబంధించిన అంశాల పైన శ్రద్ధ చూపడం లేదని తెలియజేశారు ఉపాధ్యాయుల పట్ల శ్రద్ధ చూపి వారి సమస్యలను పరిష్కరిచాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్ భాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యా యులకు రావలసిన ఆర్థికబకాయలు పేరుకుపోయాయని ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి కలిగి వాటి పట్ల ప్రవర్తించడం లేదని అన్నారు ఇప్పటికైనా ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఉద్యోగులకు పిఆర్సి బకాయిలు నాలుగు డీఏలు అరియర్స్ చెల్లించాలని 2022 పెట్టినటువంటి సంపాదిత సెలవు వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ అనేక రకమైన సమస్యలు పేరుకుపోయాయని నాడు నేడు పనులు ఎక్కడివి అక్కడ ఆగిపోయాయని వాటిని పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలోయుటిఎఫ్ రణభేరి గోడ పత్రిక ఆవిష్కరించడం జరిగింది ఈనెల 15వ తేదీన ప్రారంభం కానున్న యుటిఫ్ ఆర్థిక బకాయిల కోసం తలపెట్టిన పోరాట కార్యక్రమం రణభేరి బైక్ ర్యాలీలో ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.రాష్ట్ర కౌన్సిలర్ సదాశివరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధ నేతల ఉపయోగించుకోవడం ఎంతవరకు సమంజసమని, ఉపాధ్యాయులకు యాపుల నుంచి విముక్తి కలిగించాలని కోరారు. జిల్లా ట్రెజరర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ డీఎస్సీలో సెలెక్ట్ అయిన వారికి వెంటనే నియామకాలను చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆదినారాయణ సుధాకర్ నాయుడు అక్రమ భాష దావుద్దీన్ సురేందర్ రెడ్డి రమణ మూర్తి శ్రీధర్ రెడ్డి మండల నాయకులు సుధాకర్ వేణుగోపాల్ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

# టమోటా మార్కెట్‌లో దళారి దౌర్జన్యాలను అరికట్టండి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :**
ములకలచెరువు టమోటా మార్కెట్ ను శనివారం అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణారెడ్డి సందర్శించారు. అనంతరం రైతులు తమ జరుగుతున్న సమస్యలను వివరిస్తూ న్యాయం చేయాలని కోరారు.దళారి దౌర్జన్యాలపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు తమ వేదనను తెలియజేస్తూ వంద రూపాయల అమ్మకానికి పది రూపాయలు కమిషన్ పేరుతో దళారులు కోత కోస్తున్నారు. అంతేకాక, ఒక క్రేట్ టమోటాలు దించడానికి కూలి వసూలు చేస్తూనే, అదే సరుకు దళారుల బండి మీద మళ్లీ లోడింగ్ చేయడానికి కూడా రైతులపై భారం మోపుతున్నారు.ఈ విధమైన అన్యాయ పద్ధతులు కొనసాగడం వల్ల రైతులు భారీ



నష్టాలు ఎదుర్కొంటున్నారని, అప్పుల బారిన పడి ఆత్మహత్యల దిశగా వెళ్లే పరిస్థితి నెలకొంటోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇకపోతే, రైతులకు సరైన గిట్టుబాటు ధర కూడా అందడం లేదని స్పష్టంగా తెలిపారు. మధ్యవర్తుల దౌర్జన్యాలు, దళారి వ్యవస్థ దోపిడీలు కొనసాగుతున్న నేపథ్యంలో రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతింటోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ మాట్లాడుతూ "రైతులు ఉత్పత్తి చేసిన పంటకు సరైన గిట్టుబాటు ధర లభించడం ప్రతి రైతు హక్కు. అయితే ఇక్కడ జరుగుతున్న దళారి దోపిడీలు రైతుల కష్టాలను మరింత పెంచుతున్నాయి. రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ నిలబడుతుంది. రాష్ట్రప్రభుత్వంవెంటనే చర్యలు తీసుకుని రైతులను రక్షించాలి" అని డిమాండ్ చేశారు. "రైతు శ్రమ వృథాకాకూడదు.దళారి వ్యవస్థ కారణంగా రైతులు ఇంతలా నష్టపోవడం చాలా బాధాకరం. రైతుకు రక్షణ కల్పించడం, గిట్టుబాటు ధర ఇవ్వడం ప్రభుత్వానికి బాధ్యత. రైతు శ్రమను దోపిడీ చేసే ఈ వ్యవస్థపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి" అనిప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్యజిల్లాఉపాధ్యక్షులు చెన్న కృష్ణ,గిరిబాబు, ములకలచెరువు మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, దారపారేసి,మంగునాయక్‌కాంగ్రెస్ నాయకులు ,రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమంలో ధర్మసభను ఏర్పాటు చేసి ప్రజలను రక్షించండి

– పాలకులను వేడుకున్న అవధూత వెంకట సుబ్బారెడ్డి




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, ములకల చెరువు మండలం,వేపూరు కోట గ్రామం నందు గత 28 సంవత్సరాలుగా ప్రజలు సుభిక్షంగా ఉండటానికి యజ్ఞయాగాలు నిర్వహించి ప్రజల కోసమే తమ జీవితాలను త్యాగం చేశామని అవధూత వెంకటసుబ్బారెడ్డి స్పష్టం చేశారు. శనివారం మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఈ మేరకు పాత్రికేయులు సమావేశంనిర్వహించారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ 28 సంవత్సరాల క్రితం వారి గురువైన ఆదినారాయణ స్వామి ఆదేశాలచే తను ఆశ్రమం నెలకొల్పానని ఆయన ఆజ్ఞ ప్రకారమే యజ్ఞయాగాలు ఎన్నో నిర్వహించి ప్రజలకు కలిగే విపత్కర పరిస్థితులను అడ్డుకున్నామన్నారు. దానితోపాటు నిత్యాన్నదానం ఏర్పాటు చేసి లక్షల మందికి కడుపునింపామన్నారు. ముఖ్యంగా కరోనా రక్కసి సమయంలో స్వయంగా భోజనాలు చేసుకుని మద నపల్లి పట్టణమంతాతిరుగుతూఎందరికో ఆకలి తీర్చమన్నారు. ఎటువంటి లావాపేక్ష లేకుండా ప్రజాసంక్షేమమే పరమావధిగా నిత్యం పాటుపడుతున్నా మన్నారు. తమఆశ్రమాన్నినమ్మిఎందరికో నయం కాని జబ్బులు నయం చేసుకు న్నారని, రాబోవు తరాలకు కీడు జరగనుందని దాన్ని నివారణకు ధర్మ సభ ఏర్పాటు చేస్తే తాము ముందుండి యజ్ఞ యాగాలు నిర్వహించి ప్రజలకు మేలు చేకూరుస్తామని తెలియజేశారు.దీనికి అయ్యే ఖర్చును కూడా తామే భరిస్తామని పాలకులు ధర్మసభ ఏర్పాటుకు ముందుకు రావాలని అభ్యర్థించారు

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే, ముక్కా వరలక్ష్మమ్మ

**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం సున్నాపురాళ్లపల్లికి చెందిన మునగ భాగ్యమ్మకు శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 44,270 రూపాయల, అదేవిధంగా ఇదే మండలంలో ఓబులవారి పల్లె గ్రామంలో నూకా నిఖితకు 69,086 రూపాయలు ,నూకా మురళి మోహన్ రెడ్డికి 25,800 రూపాయలు, సయ్యద్ అష్రఫ్ అలీకి స్థానిక మండలంలో 52,800 రూపాయలు,ఈ మండలంలో శివశంకరా పురం లో కటికం తులసమ్మకు 52,800 రూపాయలు,జీవి పురానికిచెందిన 42,746 రూపాయలు, గాదెల గ్రామానికి చెందిన వంగినేని రాధమ్మకు 33,332 రూపాయలు,కొర్లకుంట గ్రామంలో మల్లు వెంకటరెడ్డి 40,785 రూపాయలు, బోటిమీదపల్లికి చెందిన 36,739 రూపాయలు, పెద్ద ఓరుంపాడు గ్రామానికి చెందిన సత్తులూరీ నాగభూషణంకు 30,786 రూపాయులు,అప్పగుంటపల్లీకి చెందిన అనికా శ్రీనివాసులుకు 66,713 రూపాయలు,విలువైన చెక్కులను ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మమ్మ లు వారి వారి స్వగ్రామంలో నివాసాలకు వెళ్లి ఆత్మీయ పలకరిస్తూ చెక్కులను అందజేశారు.వారికి గ్రామ గ్రామాన ఘనంగా శాలువాలతో పూలమాలతో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రజల కష్టాల్లో అండగా నిలబడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆరోగ్యానికి ఈ సహాయం ఉపయోగపడుతుందని వారుతెలిపారు.ఈకార్యక్రమంలోప్రతి గ్రామంలో కూటమి నాయకులతోపాటు వైకోటకు చెందిన మాజీ సర్పంచ్ బాలాజీ, సీనియర్ నాయకులు వెంకటేశ్వరాజుపలువురుటిడిపినాయకులుకార్యకర్తలుఅభిమానులుభారీగా పాల్గొన్నారు.



# మిట్స్ యూనివర్శిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఇండస్ట్రీ విజిట్

– తిరుపతి ఐఐటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రీసెర్చ్ ల్యాబ్ సందర్శన




**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపం లోని మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరంచదువుతున్నవిద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,తిరుపతి (ఐఐటీ తిరుపతి)లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రీసెర్చ్ ల్యాబుకు ప్రత్యేక పరిశ్రమ పర్యటన నిర్వహించారు.ఇందులో భాగంగా ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ మామిళ్ల రవిశంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరికరాలు,డిజైన్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ప్రక్రియలు, రోబోటిక్స్, ఆటోమేషన్ టెక్నాలజీలు,అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ టెస్టింగ్ పద్ధతులు,3డి ప్రింటింగ్ టెక్నాలజీ,అలాగే సిములేషన్ మరియు రీసెర్చ్ ప్రాజెక్టుల నిర్వహణపై ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించారు. విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ చాలా ముఖ్యమని, పరిశ్రమలను సందర్శించడం ద్వారా అక్కడ జరిగే ఆధునిక పరిశోధనలపై అవగాహన పొందగలరన్నారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పరిశోధనలకు కావలసిన ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని,విద్యార్థులు వాటిని అందిపుచ్చు కోవాలన్నారు. అంతేకాకుండా విద్యార్థులు ఐఐటీ తిరుపతి నిపుణులతో అక్కడ జరుగుతున్న ప్రాజెక్టులు, ఇండస్ట్రీ–అకాడమిక్ కలబోత అవకాశాలు, భవిష్యత్ పరిశోధన దిశలు, ఇంటర్న్‌షిప్‌లు, హైఎండ్ టెక్నాలజీ శిక్షణ అవకాశాల గురించి సమగ్ర అవగాహన పొందారు.పరిశోధనశాలలో జరుగుతున్న ఆధునిక ప్రయోగాలు,డెమోన్స్ట్రేషన్లు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని,జిజ్ఞాసను కలిగించాయి.ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ కోఆర్డినేటర్స్ పి.రాజేష్, డాక్టర్ రూపశ్రీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పునాస మామిడి రైతుకు తప్పని తిప్పలు

ధర లేక చెట్లకు మంగు పడి నాణ్యత లేని దిగుబడి

**చిట్వేలి, మేజర్ న్యూస్** : ఏడాది మామిడి రైతుకు ఎనలేని కష్టం వచ్చి పడింది ఆ కష్టాన్ని అధికమించి తట్టుకున్న మామిడి రైతు అదే మామిడి తోటల్లో కొంత భాగం పునాస రకం మామిడికాయ కాపుకొచ్చి కాస్త ఉపశమనం కలిగిస్తుందని అనుకోకుండానే తీరని దెబ్బ తీసింది. మండల వ్యాప్తంగా పునాస మామిడి కూడా సాగు చేస్తున్న రైతులు ఉన్నారు. ఆరవ నెల నుండి పునాసకాయ దిగుబడి మొదలవుతుంది పూతగా పింద, పడిడిసెంబర్ వరకు సాగు చేసే కొద్దికి పంట దిగుబడి వస్తుంది కానీ ఈ ఏడాది అప్పుడప్పుడు వర్షాలు పడడం వలన ఉన్న కాస్త పూత పురుగు పట్టడం చిన్న పిం దగా ఉన్నప్పుడే దోమ కాటుకు గురై చెట్టుకే మాగిపోవడం పునాస మామిడి చెట్టుకు బంక కారణం రకరకాల కారణాలవల్ల దిగుబడి తక్కువ దానితోపాటు ధరలు పలక పోవడంతో పునాసమామిడి రైతు దిగాలు చెందాడు. ఈ ఏడాది రైతుకు ఏ పంట చూసినా నష్టాలే తప్ప లాభాల బాటిన నడిచిన దాఖలాలు కనపడటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితులు నెలకొన్నాయి. సుమారు ఏడు నెలల పాటు పంట వస్తుంది కాస్తయినా ఉపశమనం చెందుదాములే అనుకున్న రైతుకు అప్పుల పాలవుతున్నామని పునాస మామిడి రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పునాస సాగులో కూడా పూతకు మందు చిన్న కాయకు మందు మంగుకు మందు ఇలా పిచికారి చేసిన కాయ నాణ్యత లేకపోవడం కూడా ధర లేకపోవడానికి కారణంగా రైతులు భావిస్తున్నారు. మామూలు మామిడి పంట పూర్తవున తర్వాత వచ్చే పునాస పంట ప్రతి ఏడాది రైతుకు కాస్త ఉపశమనం కలిగిస్తూ ఉండగా ఈ ఏడాది అది కూడా లేకుండా పోయింది. మందులు అధిక ధర కావడంతో పునాస మామిడి తోటకు పిచికారి చేయాలన్న కొనలేని స్థితిలో ఉన్న పునాస రైతు కలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది. ఎన్ని అప్పులు చేసిన వ్యవసాయం చేసే రైతన్నకు మాత్రం ఆఖరికి మిగిలేది అప్పుతప్ప ఇంకేమీ లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఘనంగా నల్లారి సోదరుల పుట్టినరోజు వేడుకలు





**కలకడ, మేజర్‌న్యూస్:** కలకడ మండలం పీలేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ (కూటమి) నాయకులు అందరు కలసి పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆఫీస్ ఆవరణంలో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. బాణాసంచ పేలిచి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి అంగ ంరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.ఈ జన్మదిన వేడుకల్లో కలకడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ బరకం శ్రీనివాసులు రెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెంకటరమణ నాయుడు, మాజీ జెడ్పిటిసి తిరుపతి నాయుడు, బాలయ్య గారి పల్లి సర్పంచ్ విశ్వనాథ నాయుడు, ఎంపిటీసీ చంద్ర మోహన్, మాజీ సర్పంచ్ త్యాగరాజు, జిల్లా విద్యా



కమిటీ మెంబర్ కేశవ నాయుడు, టిడిపి నాయకులు వెనుగొండ ప్రసాద్ నాయుడు, ఆనంద రెడ్డి, సీనియర్ నాయకులు కోట రమణ, కమల్నాథ్ తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లింమైనారిటీసోదరులు ,జనసేన నాయకులు ,బిజెపి నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశంపార్టీ క, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లు,గ్రామ కమిటీ అధ్యక్షులు, టిడిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచ్ లు,ఎంపిటీసీ లు,మాజీ ఎంపిటీసీ లు, టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎవరిది ఈ పాపం

రోడ్డు పక్కన ఉండటం శాపమా



**రాజంపేట, మేజర్ న్యూస్:** రోడ్డు పక్కన పది మందికి నీడ ఇవ్వడం తప్ప అదే ఈరోజు మాకు శాపంలా మారింది ఇది ఎవరి పాపం అని దీనంగా రోడ్డుపైన మొండిగా దీనవదనంతో వేడుకుంటున్నాయి. విద్యుత్తు, మున్సిపాలిటీ అధికారులకు రెండో శనివారం అంటేనే అది వారికి పండగలా ఉంటుంది. చెట్లు పెరిగాయని, తీగలకు అడ్డొస్తున్నాయని నెపంతో చెట్లను తెగ నరుకుతున్నారు. పర్యావరణవేత్తలు, ఉన్నత అధికారులు మాత్రం పర్యావరణం పరిరక్షణ పేరుతో వేలు , లక్షలు ఖర్చు పెడుతున్నారు తప్ప ఉన్న చెట్లనుకాపాడాలన్నధ్యాస లేకుండా పోతుంది. వాతావరణంలో కలుషితమైన అయినా గాలిని తగ్గించేందుకు ప్రపంచ సమాజం నడుము బిగిస్తుంటే రాజంపేటలోఅధికారుల తీరు మరోలా ఉంది. అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏడి విద్యుత్ శాఖ అధికారికి కు ఎవరన్నా కోరగా చెట్లను తొలగించిన విషయము నా దృష్టికి రాలేదని సమాధానమిచ్చారు.

# హార్టికల్చర్ పీహెచ్డీ ప్రవేశానికి ఆల్ ఇండియా ర్యాంక్ సాధించిన నవీన్



**రామాపురం మేజర్‌న్యూస్:** మండలంలోని కసి రెడ్డి గారి పల్లె పంచాయతీ కొత్త రోడ్డు నారాయణ పురంకు చెందిన ఏనుగుల నవీన్ హార్టికల్చర్ పీహెచ్డీ చేయడానికి ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో జాతీయస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించాడు చిన్నతనంలోనే తండ్రినిపోగొట్టుకున్న నవీన్ ఒకటి నుండి 8 వరకు శ్రీ శారద హై స్కూల్ వేంపల్లి 9 10 జిల్లా పరిషత్ హై స్కూల్ వేంపల్లి అనంతపురం జిల్లామడకశిర హార్టికల్చర్ డిప్లమా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ అనంతరాజుపేట బిఎస్సి ఎం ఎస్ సి పూర్తి చేసి హార్టికల్చర్ లో పీహెచ్డీ చేయడానికి ఎంట్రన్స్ రాయగా ఆల్ ఇండియా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడంతో పలువురు నవీన్ ను ప్రశంసించారు చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి తల్లి అంగన్వాడి టీచర్ గా పనిచేస్తూనే తన కుమారుని ఉన్నత చదువు చదివించిన తల్లి ఆశలు నెరవేరుస్తూ నవీన్ ఉన్నత స్థాయికి రాగలిగాడు అని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం కేతరాజుపల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 206లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు చెయ్యకూడదు అని రెవెన్యూ అధికారులు తహసీల్దార్ పుల్లారెడ్డి సూచనల మేరకు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.ఇటీవల ఈ భూమిలో వివాదాలు ఎక్కువ కావడం,పిర్యాదులు వస్తుండడంతో ఈ మేరకు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలియజేశారు.

